# వికసిత

**A** అడల్ట్స్ ఓన్లీ కథ!


కె.వి. లక్ష్మి

అరగంట నుంచీ ఆమె ( లోచనలతో ఆరాటంగా ఎదురుచూస్తున్నాను. గదంతా పచార్లు చేస , మధ్య మధ్య అందంగా పూలతో అలంకరించిన మంచాన్నీ, గదినీ చ స్తోంటే నెర్వెస్‌గా వుంది.

ఇంతలో...

కిర్రుమని తలుపు చప్పుడు విని ంచింది.

తల తిప్పి చూశాను.



నిలువెత్తు సౌందర్యం... ఒక్కసారిగా గ డె లయ తప్పినట్టయ్యింది. మనసంతా మధు హలతో నిండిపోయింది. తలుపు గడియవేసి పాలగ్లా తో వస్తోంది.

ఆమె అలా... అలా... హంస గమనం వస్తోంటే... గదిలోకి కాకుండా నేరుగా నా హృదయంలోకి నడిచి వస్తున్నట్టు మనసు ఆనందంతో సాగరంలా ఉప్పొంగింది.

నాలుగడుగులు వేసి ఆమె నేలకి అతుక్కుపోయినట్టు అక్కడే ఆగిపోయింది.

విస్మయంగా చూశాను. స్త్రీ సహజమైన బిడియానికి నవ్వొచ్చింది.

ఎదురెళ్ళి పాల గ్లాసందుకుని సాదరంగా ఆహ్వానం పలికాను. భుజాల చుట్టూ చేయి వేయబోయాను.

అంతే!

షాకొట్టినట్టు ఒక్కసారిగా విదిలించింది. 'కొత్త కదా! సిగ్గూ... భయం... టెన్షన్...' నా పెదాల మీద చిరునవ్వు చోటు చేసుకుంది.

వెళ్ళి మంచం మీద కూచుని రమ్మని పిలిచాను. నెమ్మదిగా, నాజూకుగా కదిలి వచ్చింది.

కూర్చోమన్నాను.

నాకు దూరంగా మంచం మీద ఆనీఆననట్టు కూర్చుంది. ఆమెని తాకుతున్నట్టుగా కొద్దిగా జరిగాను. చటుక్కున లేచి నిలబడింది. నేను ఇటు జరిగి కూచోమన్నాను. కూర్చుంది.

పాలగ్లాస్ ఆమె నోటికందించాను. వద్దన్నట్టు చేత్తో వారించింది. నేను సగం త్రాగి ఇచ్చాను.

''ఛీ... ఎంగిలి'' మొహం అసహ్యంగా పెట్టింది.

''ఎంగిలనుకుంటే నువ్వు ముందే తాగవచ్చు కదా?'' ఆశ్చర్యంగా అడిగాను.

''ముందు తాగితే అన్నీ నేనే తాగేదాన్ని. కానీ పెద్దమ్మ మీకిమ్మని చెప్పింది'' తలెత్తకుండానే చెప్పింది.

''సగం పాలు నిన్ను త్రాగమని పెద్దమ్మ చెప్పలేదా?''

''ఊహు'' అంది.

''నేను చెప్తున్నా కదా ఏది తిన్నా, తాగినా ఈ రాత్రి ఫిఫ్టీ ఫిఫ్టీ'' గ్లాస్ ఆమె ముందుంచాను.

''ఛీ... నాకిష్టం లేదు'' మొహం చిట్లించింది.

''పోనీ ఇలా ఇష్టమేనా...'' ఆమె సుకుమారమైన చేతిమీద చేయి వేశాను.

చేయి లాక్కుని, ''మగాళ్ళని ఇలా తాక్కూడదని పెద్దమ్మ చెప్పింది''

ఆమె అమాయకత్వానికి నవ్వు వచ్చింది.

''పరాయి మగాళ్ళు తాక్కూడదు. నేను నీకు తాళికట్టిన భర్తని'' చొరవగా పైట మీద చేయి వేశాను.

గబుక్కున గుంజుకొని నిలబడి ''నాకు ఇలాంటి పోకిరీ వేషాలు ఇష్టం వుండదు'' రుసరుసలాడింది.

నాకు షాక్ తగిలినట్టయ్యింది.

''పోకిరీ వేషాలా? నేనంటే ఇష్టం లేదా?'' అనుమానంగా అడిగాను.

''ఇష్టమే'' అన్నట్టు తల వూగించింది.

''మరి అలా దూరం దూరంగా వుంటున్నావెందుకు?''

''మగాళ్ళు చెడ్డవాళ్ళని పెద్దమ్మ చెప్పింది''

''పోనీ సినిమాలు చూస్తావా? టీవీలో వచ్చే సీయల్స్ చూస్తావా? వీక్లీలు చదువుతావా?''

''ఛీ ఛీ అవన్నీ పిల్లల్ని పాడు చేస్తాయట. అందుకే వాటిజోలికి పోను'' ఇంతలేసి కళ్ళతో వోరగా చూస్తూ చెప్పింది.

అలవోకగా కదుల్తున్న చెవి జూకాలు, అందమై పెదాల విరుపులు చూస్తూ నన్ను నేను కంట్రోల్ చేసుకోవటం కష్టమైంది.

నా ప్రతి చర్యకి పెద్దమ్మ అంటోంది. పెద్దమ్మ చెప్పింది అంటూ దూరంగా వుంచుతోంది.

నాకు నీరసం ముంచుకొచ్చింది. ప్రాణం వుసూరుమంది. పంచభక్ష్యాలు విస్తట్లో వడ్డించి, తినకు దని ఆంక్ష పెట్టినట్టుంది.

ఆమె నవ్వులో విరిసిన మల్లెలు ఏరుకోవాలని, ఆమె చెక్కిళ్ళలోని నును సిగ్గులు దోచుకోవాలని, చిగురు మేని స్పర్శతో పులకించిపోయి, మనసులు కలబోసుకుని... ఎన్నో.. ఎన్నెన్నో కబుర్లు చెప్పుకోవాలని, ఆ చెలిమిలో, ఆ చేరువలో మేను మరిచి, మైమరిచి హద్దులు దాటి... ప్చ్...

మీ కోసం ఎంతసేపని వేచివుండగలను అన్న అగరొత్తుల ధూపం అసహనంగా గాలిలో కలిసిపోయింది. మల్లెలు వాడిన మొహాలతో నన్ను జాలిగా చూస్తున్నాయి. గులాబీలు మాత్రం తమ కోపాన్ని ప్రకటించుకున్నట్టు గుర్రుగా చూసాయి. కనకాంబరాలు మా మీద కనికరమే లేని క్రూరులు అన్నట్టు కోపంగా చూసాయి. మంచం వెక్కిరించింది.

గోడమీది రాధాకృష్ణుల తైలవర్ణ చిత్రంలో కృష్ణుని గాఢ పరిష్వంగంలో తన్మయత్వమొందుతూ అర్ధ నిమీలిత నేత్రాలతో చూస్తోంది రాధ. ఆ ప్రణయ మూర్తులని చూడగానే మనసంతా ఆదోలా అయ్యింది.

ఆలోచనల నుండి తేరుకొని చూస్తే ఆదమరిచి హాయిగా నిద్రపోతోంది.

ఆమె తీరుచూస్తే ఇరవైయ్యేళ్ళ పరువాల కుప్పగా కాకుండా పసిపాపాయిలా తోచింది.

పూతరేకుల్లాంటి పలుచని పెదవులు... గులాబీల సౌకుమార్యాన్ని... ఎరుపుని ఆపాదించుకున్న నున్నని బుగ్గలు... తమని తాకమని వూరిస్తూ ఆహ్వానిస్తున్నా... ఏ విషయంలోను తొందరపాటు ప్రదర్శించని తత్వం... చిన్ననాడే అలవడిన సంస్కారం... ఆమె నిర్ణయానికి భిన్నంగా ప్రవర్తించలేక ఆమెకి దూరంగా నిలబెట్టాయి. ఆమెని రెండు చేతులతో చుట్టేసి మల్లెచెండులా హృదయానికి హత్తుకోవాలనే బలమైన కోరికని బలవంతాన అదుపులో వుంచుకున్నాను.

ఇద్దరం ఒకే మంచం మీద నిద్రిస్తున్నా... మానసికంగా ఇరువురి నడుమ ఎన్నో యోజనాల దూరం చోటు చేసుకుంది. నిద్రలేని రాత్రులు బాధిస్తున్నా, కలత నిద్రలో కలవరపడుతున్నా, యవ్వనం తొందర పెడుతున్నా ప్చ్... సంస్కారం మనసుని శాసిస్తోంది. ఆమె సమక్షం నాకు శిక్షగా, సహనానికి పరీక్షగా మారింది.

మూసి వున్న ఆమె హృదయ కవాటాలు, చిగురించిన నా తలపుల్ని, తొలి వలపుని లేచివుళ్ళుగానే వాడిపోయి, మాడిపోయి మోడుగా మార్చుతోంది.

''వంశీ! కొందరాడాళ్ళు ఫస్ట్‌నైట్ వూరికే బెట్టు చేస్తారు. సెక్సంటే ఇష్టం లేనట్టు నటిస్తారు. మొగుడ్ని తమ చుట్టూ తిప్పుకోవాలనుకుంటారు. కాళ్ళ బేరానికి తెచ్చుకోవాలనుకుంటారు. అంత బిగించుకొని కూర్చున్న వాళ్ళు కాస్త ఫోర్స్ చేస్తే చాలు వూరికే లొంగిపోతారు. అదో టైపు మెంటాలిటీ. ఇంతకీ మీ ఆవిడ ఏ టైపు?''



పర్సనల్ లైఫ్‌లోకి తొంగిచూసే ప్రయత్నం చేశాడు మదన్.

నాకు చిరాకేసింది. ఒకరి బెడ్‌రూం విషయాలు తెలుసుకోవాలని అంత తహ తహ ఎందుకో వెధవకి.

''ఏవిట్రోయ్ కామైపోయావు? సిగ్గా'' రెట్టించాడు.

''అహ అదేం లేదోయ్... నేను మగాణ్ని నాకు సిగ్గేంటి?'' అని దాటేశాడు.

మదన్ మాటలు పదే పదే గుర్తొస్తున్నాయి. కానీ తనకలా అన్పించటం లేదు. నటించాల్సిన అవసరం తనకేముంది. ఆమె ప్రవర్తన, నడవడిక మంచి భార్యంటే ఇలా వుండాలి అన్పిస్తోంది.


నా ఇష్టాన్ని తన ఇష్టాలుగా చేసుకొంది. సినిమాలు, షికార్లు కలిసి తిరుగుతాం. ఆమె బాగా ఎంజాయ్ చేస్తుంది. చిన్న పిల్లలా కేరింతలు కొడుతుంది. నాకిష్టమైన వంటల్ని అడిగి తెలుసుకొని ఎంతో టేస్టీగా చేస్తుంది.

అలాంటి మంచి భార్యకి భర్తగా, ప్రియుడుగా, మంచి స్నేహితుడుగా వుండాలని ఆశ పడ్డాను కాని విలన్‌గా కాదు.

ఫోర్స్ చేసి నో... నెవ్వర్... అలా చేస్తే నేను భర్తని కాదు. విలన్ని, యస్. మనసుతో ప్రమేయం లేకుండా... హృదయం స్పందించకుండా... శరీరంతో ఆడుకుంటే విలనే

మ్యాగజైన్స్, న్యూస్ పేపర్స్, టీవీ చానల్స్... టోటల్‌గా అందరిపైనా అలిగి తన సినిమా 'అశోకా' గురించి షారుఖ్ ఖాన్ ఏం చెప్పకపోయినా, పబ్లిసిటీ ఇవ్వకపోయినా సరే, అందరూ 'అశోకా' గురించే మాట్లాడుకుంటున్నారు. క్రేజ్ అంటే అదీ మరి! 'నెగటివ్' ఎప్పుడూ ఎట్రాక్షనే! ఏమీ పబ్లిసిటీ చెయ్యకపోవడం కూడా ఓ పబ్లిసిటీనే! అదీ మేటర్!

అంటారు. ఒక బెస్ట్ ఫ్రెండ్‌లా మూవ్ అవుతోంది. విలన్‌లా బిహేవ్ చేస్తే భర్త యిన ఆమె హృదయంలో ఎప్పటికీ విల న్‌గానే మిగిలిపోతాను. డ్యాక్టర్ ఫ్రెండ్‌ని కలిశాను.




''చూడు వంశీ! ఆడ వాళ్ళంతా ఒకే రకంగా వుండరు. మొదటి రాత్రికి కొందరు మనస్ఫూర్తిగా సిద్ధపడితే, మరి కొందరు పెద్దవాళ్ళు చెప్పినట్టు నడుచు కుంటారు. కొంతమంది ఇష్టం లేకపో యినా సొసైటీలో పరువు మర్యాదలకి తల్గొగ్గి రాజీపడిపోతారు. ఇంకొందరు మనఃశరీరా లు ఇష్టం లేకుండా ఏ పనికీ సిద్ధ పడరు. చాలా తక్కువ మందిలో మాత్రం జడత్వం వుంటుంది. భర్త తాకినా ఎలాంటి స్పందనలు లేకుండా వుండిపోతారు. కారణం, సెక్సంటే అయిష్టత కావచ్చు. అది ఘోరమైన తప్పుగా భావించే వాతావరణంలో పెరగటం కావచ్చు. అటువంటి వారి విషయంలో భర్త ఓర్పుతోను, సహనంతోను వ్యవహరించటం చాలా అవసరం. అదే సమయంలో భర్త ప్రేమగా వుంటూ ఆమె ఆలోచనలు తనకి అనుకూలంగా మార్చుకొనేలా ప్రవర్తించాలి.

నీ విషయంలో... వికసితను ఆమె పెద్దమ్మ దత్తు తీసుకొని పెంచి పెద్ద చేసింది. పురుష ద్వేషిణియైన పెద్దమ్మ కన్యగానే మిగిలిపోయింది. ఆమె పెంప కంలో పెరిగిన వికసిత సహజంగానే పురుషుడికి, ఆ ఆలోచనలకి ఆమడ దూరంలో వుండిపోయింది. మొగ్గగా వుండిపోయిన వికసితను నీ ప్రేమతో, లాల నతో, సహనంతో పువ్వుగా వికసింపచేయాలి. బెస్టాఫ్ లక్'' వివరించాడు.

ఆమెను నాకు అనుకూలంగా ఎలా స్పందింపచేయాలో తెలియగానే శరీరం దూదిపింజలా తేలిపోయింది. మనసు హుషారుగా విజిల్ వేసింది.

ఆరోజు బాగా తలనొప్పిగా వుండి, మూడింటికే ఇంటికి బయలుదేరాను.

బెడ్‌మీద వికసిత బోర్లా పడుకుని 'భూమి' చదువుతోంది. కాళ్ళు రెండూ పైకి లేపి విలాసంగా వూగిస్తోంది. చీర... లోపావడ మోకాళ్ళ వరకు చెదిరిపోయి వుంది. నున్నగా... అందంగా మెరిసిపోతున్న కాలి పిక్కల్ని, జారిన వెండి మువ్వల పట్టీలు తమకంగా ముద్దాడుతున్నాయి. ఆ పొజిషన్‌లో ఎంతో అందంగా వుంది వికసిత.

దొంగ పిల్లిలా అడుగులు వేస్తూ ప్రక్కనే వున్న కుర్చీలో నెమ్మదిగా... చాలా నెమ్మదిగా కూర్చున్నాను. ఆమెలో చలనం లేదు. ఊపిరి తీసుకుంటే ఆ చప్పుడు ఆమెకి తెలిసిపోతుందేమోనని ఊపిరి బిగబట్టుకుని ఆమెకేసి కన్నార్పకుండా చూస్తున్నాను. తలుపు తోసుకొని లోనికొచ్చి బెడ్రూమ్‌లో తన పక్కనే కూర్చున్నా పట్టనంత ఇదిగా పుస్తకంలో లీనమైందంటే ఏం చదువుతుందో అంతుపట్టలేదు. ఛైర్‌లోంచి లేవకుండానే కొంగలా కొద్దిగా మెడసాచి తొంగిచూ శాను. యాహూ... ఎగిరి గంతేయాలనిపించింది. కానీ తమాయించుకున్నాను. అందుక్కారణం వికసిత చదువుతున్న 'అడల్ట్స్ ఓన్లీ' కథ కాదు... పైట స్థాన భ్రంశం చెందటం వల్ల నా చూపుని పర్మినెంట్‌గా అక్కడే అతికించేశాను. మెడ సాగదీసుకుని చూడ్డం వల్ల మెడ నొప్పిగా అన్పించినా అలా దొంగతనంగా చూడ్డం చాలా థ్రిల్లింగ్‌గా వుంది.

తలనొప్పి ఏమైందో మర్చిపోయాను. ఏ చిన్న అలికిడైనా ఆమె ఆ పొజిషన్ నుండి లేస్తుందేమోనని అలా చూస్తూ... చూస్తూ ఎంతసేపుండిపోయానో!

''మీరొచ్చి ఎంతసేపయింది?'' వులిక్కిపడ్డాను.

''నేను గమనించనేలేదు. అయినా ఈ టైంలో వచ్చారేంటి?'' లేచి పైట సర్దు కుంటూ గాభరాగా అడిగింది.

''నేను... నేను... ఆ.. ఊ... ఇ... ఇప్పుడే'' దొరికిపోయిన దొంగలా తడబ డ్డాను.

''ఏంటి అలా కంగారు పడుతున్నారు. ఒంట్లో బాగోలేదా?'' దగ్గరగా వస్తూ అడి గింది.

''ఆ... అవును... తలనొప్పిగా వుంటే సెలవుపెట్టి వచ్చాను''

''వుండండి ముందు ఒక కప్పు టీ తాగండి. తర్వాత మందు రాస్తాను'' వంటింట్లోకి వెళ్ళింది. వికసిత మృదువైన చేత్తో మందు రాస్తోంది. నాకసలు తలనొప్పి వుందో లేదో తెలీట్లేదు. ఇంత క్రితం బెడ్ మీద చూసిన దృశ్యమే కళ్ళముందు పదే పదే రివైండ్ అవుతోంది. మనసు వుల్లాసంగా కేరింతలు కొడుతోంది.

''ఏవిటి వొళ్ళంతా హఠాత్తుగా వెచ్చబడింది. జ్వరం కూడా వస్తోంది'' భయంగా అంది. అవును ప్రేమజ్వరం... మనసు తియ్యగా మూలిగింది.

ఇంతకుముందు వీక్లీలు అలానే చెక్కు చెదరకుండా వుండేవి. ఈమధ్యకాలం లోనే పుస్తకాలు కాస్త నలిగినట్లనిపిస్తోంది. అంటే మిగిలిన వాటితోబాటు ఆ 'కథల్ని' కూడా చదువుతోంది. అదీ ఎంతో ఇన్‌వాల్వయి. ఆలుమగల అను బంధం... వారి నడుమనుండే పవిత్రమైన వైవాహిక బంధం గురించి ఆమె క్రమంగా అర్థం చేసుకుంటుంది.

పెళ్ళయిన తర్వాత వేసవి చివరి రోజులు మల్లెలు మారాం చేస్తుండగా... జాజులు జాలిగా చూస్తుండగా నిరాసక్తిగా గడిచిపోయాయి. వర్షాకాలంలో.. చినుకు చినుక్కీ మనసు జివ్వుమంటోంది. శరీరం వెచ్చదనం కోసం తహతహలా డింది. దుప్పటితోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది.

కొద్దిరోజులుగా దొంగ నిద్ర నటిస్తూ వికసితని జాగ్రత్తగా వాచ్ చేస్తున్నాను. బెడ్‌మీద అశాంతిగా కదుల్తోంది. నేను నిద్రపోతున్నాననుకొని చేరువగా వచ్చి మొహంలో మొహం పెట్టి తదేకంగా చూస్తుంది. క్రాఫ్‌లోకి వేళ్ళు జొనిపి సుతా రంగా సవరిస్తుంది. హఠాత్తుగా ఆమె నడుం చుట్టూ చేయివేసి బలంగా మీదకి లాక్కొని వికసించిన ముఖ పద్మం మీద తుమ్మెదలా వాలి తేనెలను గ్రోలాలనే బల మైన కోరికను ఎలా కంట్రోల్ చేసుకొంటున్నానో నాకే ఆశ్చర్యంగా వుంది. అదీ ఆమె ఆమోదంతో జరిగితేనే ఇరువురికి ఆనందం. ఆ మధుర క్షణాలు ఎప్పుడో?

ఓ రోజు ఆమె నిద్రపోతోంది. నాకు నిద్ర రావట్లేదు. స్టార్‌లో మూవీ చూస్తు న్నాను. రొమాంటిక్ సీన్లు అదిరిపోతున్నాయి. ముద్దు సీన్లకి హద్దేలేదు. కొద్దిసేప టికి గాని నేను గమనించలేదు. ఆమె కూడా నిద్ర నటిస్తూ సినిమా చూస్తోందని. ఆమె అలా చూడ్డం కూడా నాకు అనుకూలంగా మారవచ్చని ఆశపడ్డాను.

కొంత కాలం ఎడబాటు తర్వాత కలుసుకున్నారు హీరోహీరోయిన్లు. ఒకరి కౌగిలిలో మరొకరు స్వాంతన పొందుతున్నట్లు కొద్దిసేపుండిపోయారు. హీరో యిన్ హఠాత్తుగా హీరో తలని రెండు చేతులతో పట్టుకొని అతని ముఖానికి చేరు వగా ఆమె ముఖాన్ని తెచ్చింది.

ఆ హీరోయిన్ ఆ ముద్దు నాకే పెడుతున్న అనుభూతి కలుగుతోంది. నేను కూడా ఆమె మొహాన్ని గట్టిగా అదిమిపట్టుకుని కసిగా... కొద్దిసేపటికి ఆమె హఠా త్తుగా సోఫాలోకి జారిపోయింది. నేను ఆమె మీదకి వొరిగిపోయాను.

క్షణంలో స్పృహ తెలిసింది. అదంతా టీవీ సీన్ కాదని... వికసిత వచ్చి నా ఒళ్ళో కూచుని తనకు తానుగా నాకు దగ్గరై... నేను ఎన్నో నెలలుగా ఎదురుచూ స్తున్న ఆనందలోకం అంచులు చూపించిందని.... శృంగార లోకాలలో తేలియా డించిందని. కలలోలా వుంది. వైరైటీగానూ వుంది.

ఆమెకేసి చూశాను. అలసటతో వడిలిన పూవులా వున్నా... మొహంలో ఏదో ఆనందం ప్రస్ఫుటంగా కన్పిస్తోంది. విప్పారిన పుష్పంలా వుంది. ☆